ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలి

ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 30 : క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి సత్వర సేవలందించాలని ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులు, వాటి స్థితిగతుల గురించి స్టేషన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను జారీ చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులతో కలిసి చర్యలు చేపట్టాలన్నారు. దుర్గా దేవీ నవరాత్రోత్సవాలకు పటిష్ట బందోబస్తును నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రఘు చందర్, ఉమా మహేశ్వర్‌రావు, రంగారెడ్డి, డీసీఆర్‌బీ, సీసీఎస్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, సీఐలు వేణుగోపాల్, రామ్ నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎస్సైలు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో అన్యాయం జరిగిందంటే బీసీలకే

బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

మారుతీనగర్, సెప్టెంబర్ 30 : భారతదేశంలో అన్యాయం జరిగిందంటే అది బీసీలకే అని, బీసీలకు జనభా ప్రాతిపధికన 42శాతం రిజర్వేషన్ కోసం ప్రతి ఒక్క బీసీ నాయకుడు ఉద్యమానికి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మెట్‌పల్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన బీసీలకు 42శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ కుల గణన రౌండ్ టేబుల్ సమావేశాన్ని పట్టణంలోని వాసవి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ బీసీల కుల గణన లెక్క తీసిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను చేపట్టేలా ఉద్యమించాలని, పార్లమెంటులో ప్రధాన మంత్రి, శాసన సభలో ముఖ్యమంత్రి ఎంత మంది బీసీలకు స్థానం కల్పించారో ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, కార్యదర్శి బొమ్మెర శంకర్, జిల్లా అధ్యక్షులు నరేశ్, కరీంనగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, నాయకులు నారోజు రాకేశ్, రంగు సంపత్, పట్టణ, మండలాధ్యక్ష కార్యదర్శులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి సురేశ్

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

జగిత్యాల, సెప్టెంబర్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట నాయకులు ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రతి మహిళకు రూ.2500 పింఛన్ ఇవ్వాలని, ప్రతి బీడీ కార్మికురాలికి రూ.4 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. సీపీఐ నాయకులు ఎండీ మౌలానా, మణుగూరు హనుమంతు, సుతారి రాములు, శ్రీ గాదదేవదాసు, ఎండీ అక్రమ్, ఎన్నం రాధ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రాజన్న, గంగ నర్సయ్య, గంగరాజం, గంగరాజం, రాజన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257
VEHICLE FOR SALE
★MARUTHI SWIFT vdi bsiv-2018 Model. Vehicle No: TS03EU0583, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000
ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అంబారిపేటలో పౌర హక్కుల దినోత్సవం

జగిత్యాల రూరల్/వెల్గటూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని అంబారిపేటలో పౌర హక్కులు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు హాజరై దళితులకు ఉన్న హక్కులు, వాటి వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దీపిక-జితేందర్ రెడ్డి, తహసీల్దార్ రవికాంత్, ఎంపీవో శ్రీనివాస్, ఆర్ఐ అన్వేశ్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ అప్సర్, మండల విద్యాధికారి రాంచందర్, నాయకులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి, అర్బన్ మండలంలోని అంబారిపేట గ్రామాల్లో సోమవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దళితవాడల్లో అధికారులు సమావేశాలు నిర్వహించి, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో రవిబాబు, ఆర్ఐ భూమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా నేరేళ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా నేరేళ్ల హనుమాండ్లు, కార్యదర్శి పురుషోత్తం శ్రీను, కోశాధికారిగా కే శేఖర్, కార్యవర్గ సభ్యులుగా పురుషోత్తం మల్లయ్య, లక్ష్మీనారాయణ, పురుషోత్తం పరుశరాములు, శేఖర్, రాజమౌళి ఎన్నుకున్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

జగిత్యాల టవర్ సర్కిల్, సెప్టెంబర్ 30 : జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన క్రికెట్ సెలక్షన్స్‌లో అండర్ 17 బాలుర విభాగంలో శ్రీ చైతన్య హైస్కూల్ సీబీఎస్ఈలో 10వ తరగతి చదువుతున్న కోలా మణికంఠ ప్రతిభ చూపి జిల్లాకు జట్టుకు ఎంపికయ్యాడు. ఈ ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, పీఈటీలు ప్రశాంత్, వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు సర్టిఫికెట్ల పరిశీలన..

జగిత్యాల, సెప్టెంబర్ 30 : డీఎస్సీ-2024 ఉపాధ్యాయుల నియామక పరీక్షలో స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో 1.3 ప్రాతిపదికన తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్ (డీసీఈబీ)లో మంగళవారం ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు కావాల్సిన అభ్యర్థులు jagtialdeo.com వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్‌లో సరిచూసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులపై తీర్మానాలు

ధర్మపురి, సెప్టెంబర్ 30 : పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ సంగి సత్తమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. శానిటేషన్‌లో భాగంగా బ్లీచింగ్ పౌడర్, స్వచ్ఛ ఆటో ట్రైర్ల కోసుగోలు, పైప్ లైన్ మరమతులు వంటి పనులు, బతకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించి ఆమోదించారు. మున్సిపల్ కమిషనర్ బీ గంగాధర్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల, సెప్టెంబర్ 30 : ప్రజా సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ పీ రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను ఆర్డీవోతో కలిసి తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 47 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళ

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఎంఈవో శ్రీనివాస్, ఏఈ శంషేర్‌అలీ, డీటీ రాజశేఖర్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, ఏపీఎం సమత, ఏపీవో అనిల్‌కుమార్ తదితరులున్నారు.

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

సారంగాపూర్ /మేడిపల్లి /జగిత్యాల కలెక్టరేట్/ రాయికల్/మల్యాల/కోరుట/కథలాపూర్/ జగిత్యాల రూరల్: జగిత్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. అధ్యాపకులు బతుకమ్మ చరిత్రను విద్యార్థునులకు వివరించారు. ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్ పర్సన్ జ్యోతి, ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, తిరుపతి రెడ్డి, సునిత, శ్రీలత, శిల్ప, మాధవి, సుమేరా, రాజయ్య, గంగాభవాని, మాదవి, లత, స్వరూప, వసంత, ప్రియాంక, శ్రీవాణి పాల్గొన్నారు. కథలాపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, మన స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిషన్, శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థునులకు బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సందీప్, ప్రోగ్రాం ఆఫీసర్ రాజ్‌కుమార్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ సుఖప్రదాదేవి ఉన్నారు. మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాలతో పాటూ మండల కేంద్రంలోని లాస్య పాఠశాలలో నిర్వహించగా, పాఠశాల యాజమాన్యం రాజురావు, సుష్మ, ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తపోవన్ హైస్కూల్లో నిర్వహించిన బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, బతుకమ్మ విశిష్టతను పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ శ్యామ్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు. జగిత్యాల కలెక్టరేట్ జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో బతుకసంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ రావు, రమాదేవి, రజితరావు, హరిచరణ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామం సరస్వతి విద్యాలయం ఇంగ్లిష్ మీడియం పాఠశాల, భీమారం మండలం రాగోజిపేట గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మన్నెగూడెం గ్రామం సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో నిర్వహించారు. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ జగదీశ్వర్, పరాంధాం, ఉపాధ్యాయులు రేఖ, కవిత, గౌతమి, రాజ్యలక్ష్మి, మౌనిక, అంజలి, వసంత, సరిత, లక్ష్మి, శ్రీవేద, లావణ్య, దివ్యరాణి, మమత, సోని, రమ్య, సుప్రియ, రోజ, సునీత, శంకర్, రాజు పాల్గొన్నారు. సారంగాపూర్ బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలోని శ్రీరామ మాడల్ స్కూల్లో, బీర్‌పూర్ మండల కేంద్రంలోని సూర్య పాఠశాలలతో పాటు ఆయా పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలను, దసరా వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్స్ రమణ, జీవిత, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో..

మేడిపల్లి: బతుకమ్మ వేడుకలలో విద్యార్థినులు

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి వినతి

కొడిమ్యాల, సెప్టెంబర్ 30 : పంచాయతీ పారుశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు దసరా పండుగకు ముందు ఇప్పించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు సోమవారం కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెలల తరబడి ఉన్న పెండింగ్ వేతనాలు ఇప్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, శ్రీకాంత్, రాజేశం తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

సారంగాపూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని పెంబట్ల బేడ బుడగ జంగాల కాలనిలో శ్రీలక్ష్మిదేవి, దుర్గామాత ఆలయ నిర్మాణానికి సోమవారం గ్రామానికి చెందిన తోట లక్ష్మి, రాము, లక్ష్మణ్ వారి వతుగా రూ. 20.116 విరాళంగా అందజేశారు. బేడా బుడగ జంగాలకాలనీవాసులు పాల్గొన్నారు.

మల్యాలకు అదనపు బస్సులు నడుపాలని వినతి

మల్యాల,సెప్టెంబర్ 30 : మండల కేంద్రానికి ప్రత్యేకంగా అదనపు బస్సు ట్రిప్పులను నడిపించాలని జగిత్యాల డిపో మేనేజర్ సుజితకు మల్యాలకు చెందిన నల్లపు మల్లేశం, దూస వెంకన్న వినతిపత్రం అందజేశారు. జగిత్యాల నుంచి హైదరాబాద్‌కు వయా మల్యాల మీదుగా వెళ్లే సూపర్ లగ్జరీ బస్సులో మల్యాల నెండి 4 సీట్లు రిజర్వ్ ఉండగా, వాటి సంఖ్యను సైతం పదికి పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. నూకపల్లి మొడల్ స్కూల్‌కు వేళ్లే బస్సులో విద్యార్థులు ఎక్కువగా ఎక్కుతుండడంతో, మిగతా ప్రజల కోసం అదపను బస్సు ట్రిప్పులను పెంచాలని విన్నవించారు.

జిల్లా స్థాయి పాఠశాలల క్రికెట్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్30: జగిత్యాలలోని మిని స్టేడియంలో సోమవారం అండర్14 బాలుర, అండర్ 17 బాలుర, బాలికల క్రికెట్ ఎంపిక పోటీలను సోమవారం నిర్వహించినట్లు డీఈవో జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరాం నాయక్, పేట అధ్యక్షుడు విశ్వప్రసాద్ పర్యవేక్షణలో క్రీలను నిర్వహించారు. పీడీలు భాస్కరన్ అప్సర్, భూమేశ్, వినోద్, మహిపాల్, రాజేశ్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించిన మాజీ ఉప సర్పంచ్

సారంగాపూర్, సెప్టెంబర్ 30 : బీర్‌పూర్ మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ సమీపంలోని ప్రధాన రహదారి కెనాల్ బ్రిడ్జి ప్రమాదకరంగా ఉండడంతో అధికారులు మరమ్మతు చేయించడానికి రహదారిని సిరిపురం వైపు డైవర్ట్ చేశారు. ప్రధాన రహదారి పక్క నుంచి కెనాల్ రోడ్డు నుంచి డైవర్ట్ చేయగా, రహదారికి పక్కన పిచ్చి మొక్కలు మొలచి రోడ్డు ఇరుగ్గా ఉండడంతో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ హరీశ్ తన సొంత ఖర్చులతో బ్లేడ్ ట్రాక్టర్‌తో సోమవారం రోడ్డుకు పక్కన పిచ్చిమొక్కలను తొలిగింపజేశారు. హరీశ్‌ను అభినందించారు.

ఆత్మీయ సన్మానం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 30 : కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పన్నాల అంజిరెడ్డిని ఐకేపీ ఏపీఎం శంకర్ ఆధ్వర్యంలో మహిళలు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టబోయే వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని ఆయనను కోరారు. సీసీలు సురేందర్, శాంత, లావణ్య, సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

జగిత్యాల, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న పీ అద్వైత్ ఈ నెల 21 మరి 22వ తేదీల్లో ఎన్టీపీసీ రామగుండంలో నిర్వహించిన జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో 1500 మీటర్ల విభాగంలో పాల్గొని ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచారు. భువనగిరిలో అక్టోబర్ 3న జరిగే రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రజిత రావు తెలిపారు. ఇందుకు గాను నిర్వాహకులు అద్వైత్‌కు ప్రశంసాపత్రం, గోల్డ్ మెడల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్ రావు, మౌనికరావు, విద్యార్థి అద్వైత్‌ను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సారంగాపూర్, సెప్టెంబర్ 30 : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని తహసీల్దార్ జమీర్ సూచించారు. సోమవారం మండలంలోని రేచపల్లిలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో పోషనమాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శైలజ, ఆర్ఐ బాస్కర్ రావు, ఎంఎల్‌హెచ్ ప్రభుకిరణ్, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, జమున, శారద, వినీల, డిజిపాల, జమున, మాజీ వార్డు సభ్యులు మహేశ్, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో రవికుమార్‌కు జిల్లాస్థాయి 1వ ర్యాంక్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 : మండలంలోని కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన ఐతే రవికుమార్ సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్) జిల్లాలో మొదటి ర్యాంక్ వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. రవికుమార్ గురుకుల పరీక్షల్లో ఇంగ్లిష్ టీజీటీగా ఎంపిక కోసం ప్రస్తుతం మహాత్మా పూలే స్కూల్ మోర్డాడ్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. పీజీని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇంగ్లిష్ పూర్తి చేశారు. రవికుమార్ జిల్లాలోనే మొదటి ర్యాంక్ సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంఘం అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 30 : సహకార సంఘం అభివృద్ధికి సభ్యులు తమవంతు కృషి చేయాలని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల ప్రాథమిక సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షుడు పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. రుణమాఫీ పొందిన సభ్యులకు, కొత్త సభ్యులకు 41 మంది రైతులకు రూ. 50 లక్షలు రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ రిపోర్టును, సంఘం జమ ఖర్చులను సమావేశంలో చర్చించి, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంఘ కార్యవర్గ సభ్యులు రమేశ్, బేతి రాజవ్వ, దేవమ్మ, లక్ష్మి, తోట గంగారాజం, కొక్కుల శంకరయ్య, ఏలేటి రాజిరెడ్డి, సంఘ కార్యదర్శి గాజంగి వేణు, అదనపు కార్యదర్శి బోయిన రాజేశ్, సిబ్బంది మల్లేశ్, నవీన్, సుమన్, అజయ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, సెప్టెంబర్ 30 : రైతులు సంఘం ద్వారా అందించే పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రాజలింగం తెలిపారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీలో భాగంగా 167 మందికి గానూ కోటి 42 లక్షల 60 వేల 218 రూపాయలు మాఫీ రాగా, 142 మందికి రూ. కోటి 54 లక్షల 85 వేల పంట రుణాలు అందించామని, కొత్తగా 23 మంది రైతులకు రూ. 22 లక్షల 30 వేల పంట రుణాలు అందించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు మహదేవయ్య, పాలకవర్గ సభ్యుడు రామ్‌రెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, చంద్రకళ, గంగు, బక్కయ్య, సంఘ కార్యదర్శి ఉపేందర్, సిబ్బంది సురేశ్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

పెగడపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన మత్స్యకార్మికుడు గనబోయిన బాబు ఇటీవల గ్రామ సమీపంలోని వాగులో చేపల వేటకు వెళ్లి వరదలో కొట్టుకపోయి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, రూ.1000 అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజు, జక్కుల మల్లేశం, దాది సత్యం, సాతి లక్ష్మణ్, బొజ్జ నర్సయ్య, నీలం రవి, తిరుపతి, రవికుమార్ తదితరులున్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 30 : మహిళలు వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉమ్మడి జిల్లా రిజర్వు బ్యాంక్ ఇండియా అధికారి సాయి తేజరెడ్డి అన్నారు. మండలంలోని పొరండ్ల గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో ముఖాముఖీ సమావేశంలో ఆర్థిక అక్షరాస్యత, మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు రిజర్వు బ్యాంకు ద్వారా ఆయా బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎండీ మోహిజ్‌పాషా, లీడ్ బ్యాంక్ ట్రైనర్ మధుసూదన్, ఏపీఎం గంగాధర్, సీసీలు, వీవోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మారుతీనగర్‌లో స్వచ్ఛతా హీ సేవా

కోరుట/మారు